క్లుప్తంగా

స్టీల్‌ప్లాంట్ జోలికొస్తే సహించం



మాట్లాడుతున్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: ఉక్కు పోరాట యోధుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. ఈ మేరకు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 1,083వ రోజుకు చేరుకున్నాయి. వివిధ విభాగాల కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని స్వీపర్‌కు గాయాలు

పెదగంట్యాడ: మండలంలోని అరుణా థియేటర్ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ స్వీపర్ తీవ్రంగా గాయపడ్డాడు. న్యూపోర్టు ట్రాఫిక్ పోలీసుల తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని సీతానగరానికి చెందిన కొత్తపల్లి కామరాజు జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడు. మంగళవారం ఉదయం అరుణాథియేటర్ వద్ద విధులు నిర్వహిస్తున్నాడు. ఆ సమయంలో స్టీల్‌ప్లాంట్‌కు విధుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి అతన్ని బలంగా ఢీకొట్టాడు. గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందజేసి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతను నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. న్యూపోర్టు ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



బాధితురాలికి నగదు అందజేస్తున్న కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు

పెదగంట్యాడ: కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయిన వారికి ప్రభుత్వ సాయం కొండంత ధైర్యాన్ని ఇస్తుందని 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు అన్నారు. వార్డు పరిధిలోని ప్రియదర్శిని కాలనీకి చెందిన దినసరి కూలీ సమ్మిడి దుర్గారావు ఇటీవల మృతి చెందాడు. ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద రూ. లక్ష మంజూరు కాగా, అందులో తక్షణ సాయం కింద రూ.10 వేలను మృతుని భార్య వెంకటలక్ష్మికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శశిభూషణ్, సామోజి దేవి, అవంతి, ఆకుల మోహిని, వెంకటలక్ష్మీ, సుందరరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న హార్బర్ ట్రాఫిక్ సీఐ షణ్ముఖరావు

పెదగంట్యాడ: ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలని హార్బర్ ట్రాఫిక్ సీఐ షణ్ముఖరావు అన్నారు. న్యూపోర్టు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని టింపనీ స్కూల్, చైతన్య యాజమాన్యాల సహకారంతో మంగళవారం రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల రక్షణతో పాటు వ్యక్తిగత భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మత్తుకు దూరంగా.. మనవాళ్లకు దగ్గరగా ఉందామన్న అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాళ్లు కనకవల్లి, డి.యోగిష్, ట్రాఫిక్ ఏఎస్ఐ ఎంవీ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ మార్గం అనుసరణీయం

వాడవాడలా జాతిపితకు ఘన నివాళి



మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తదితరులు



గంగవరంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉరుకూటి చందు తదితరులు

పెదగంట్యాడ: అహింసా మార్గంలో జాతిని మేల్కొలిపి స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుండి నడిపించిన జాతిపిత మహాత్మాగాంధీ యావత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని స్థానిక బీసీ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న స్వరాజ్య స్థాపనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. గ్రామ స్వరాజ్యం, సుపరిపాలన, పరిపాలన వికేంద్రీకరణ, అవినీతి రహిత సమాజ స్థాపన గాంధీజీ సిద్ధాంతాలని, బాపూజీ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, నాయకులు పల్లా చినతల్లి, ధర్మాల శ్రీను, రాజాన వెంకటరావు, బి.గోవింద్, కలుకూరి మంగరాజు, గొందేశి మహేశ్వరరెడ్డి, యువశ్రీ, గొందేశి వెంకటరమణారెడ్డి, అండిబోయిన అప్పారావు, వెంపాడ అప్పారావు, సిరట్ల శ్రీనివాస్ గౌడ్, సంపూర్ణం, వెంకటేష్, సంపంగి ఈశ్వరరావు, మంత్రి శంకర నారాయణ, పిట్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధీకి నివాళులర్పించిన ఉరుకూటి చందు

జీవీఎంసీ 64వ వార్డు పరిధిలోని గంగవరం గ్రామంలోని బ్యాడ్మింటన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్ సీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ఉరుకూటి చందు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొవిరి కృష్ణ, కొవిరి నూకరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

సమతానగర్ జంక్షన్‌లో వైద్య శిబిరం..

జాగారపు శ్రీను ఆధ్వర్యంలో స్థానిక సమతానగర్‌లో జంక్షన్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వైఎస్సార్ సీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ఉరుకూటి చందు ప్రారంభించారు. మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ పోర్టు సీఐ ఎర్రం నాయుడు, ఏఎన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ అధినేత ఏఎన్ఆర్ పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..

ఐఎన్‌టీయూసీ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ గొందేశి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జీవీఎంసీ 75వ వార్డు పరిధిలోని గంగవరం పోర్టు వంతెన వద్ద జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి ఐఎన్‌టీయూసీ నాయకుడు మంత్రి రాజశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీరుకొండ రామచంద్రరావు, రాజు, పులి వెంకటరమణారెడ్డి, మంత్రి గోపి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ వైజాగ్ స్టీల్ ఆధ్వర్యంలో..

వాసవీ క్లబ్ వైజాగ్ స్టీల్ పెదగంట్యాడ ఆధ్వర్యంలో గంగవరం పోర్టు వంతెన వద్ద జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి పూలమాలలువేసి నివాళులర్పించారు. ముమ్మిడిశెట్టి ముత్యాలశెట్టి, చిట్టూరి వెంకటేశ్వరరావు, మానికేశ్వరరావు, నాగమళ్ల ప్రభూజీ, సత్యనారాయణ పాల్గొన్నారు.

69వ వార్డులో..

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెంలోని బంగారు మాంబ అమ్మవారి ఆలయం వద్ద గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల కో ఆప్షన్ సభ్యుడు గవర వెంకటరమణారావు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తుంగ్లాంలో భెల్ గేటు సమీపంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

స్టీల్ వైఎస్సార్‌టీయూసీ ఆధ్వర్యంలో..

ఉక్కునగరం: స్టీల్ వైఎస్సార్‌టీయూసీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీకి ఘనంగా నివాళులర్పించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వై. మస్తానప్ప మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన ఘనత మహాత్మా గాంధీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కర్రి దాలినాయుడు, పిట్టారెడ్డి, అండిబోయిన అప్పారావు, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, ఎన్నేటి రమణ, డి. పుల్లారావు, ఎన్. నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ వర్ధంతి

అగనంపూడి: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా పలు ప్రాంతాల్లో ఘనంగా నివాళులర్పించారు. 79వ వార్డు పాత అగనంపూడి సత్రం కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దువ్వాడ ట్రాఫిక్ ఎస్ఐ మహాలక్ష్మి జాతిపిత చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహాత్మాగాంధీ సేవా సంఘం అధ్యక్షుడు చిత్తా రామారావు, ప్రజా సంఘాల నాయకులు దానబాల పైడికొండ, బాబూరావు, లక్కరాజు రాంబాబు, నెల్లి తులసి, ముత్యాల అప్పారావు, నగరాల అప్పారావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు. 85వ వార్డు ఫార్మాసిటీ నిర్వాసితకాలనీ లేమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెదమడకల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అమ్మాజీ, లయన్స్‌క్లబ్ రీజినల్ చైర్‌పర్సన్ కిడిమి హనుమంతురావు, దానబాల అప్పలనాయుడు, గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బలిరెడ్డి సత్యనారాయణ, రత్నకుమార్, మీనాక్షి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ జీవితం స్ఫూర్తిదాయకం

కూర్మన్నపాలెం: గాంధీజీ ఆదర్శాలు ప్రతి ఒక్కరిలోనూ స్ఫూర్తినింపుతాయని 87వ వార్డు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 87వ వార్డు పరిధి కణితి గాంధీ బొమ్మ సెంటర్‌లో వార్డు గాంధీజీ వర్ధంతిని నిర్వహించారు. కార్యకర్తలందరు కలిసి గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, ప్రగడ శ్రీనివాస్, వార్డు కార్యదర్శి ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, ఎస్.పాపారావు, గోనస సన్యాసినాయుడు, ప్రగడ రాము, ప్రగడ శంకరరావు, కేవీ నారాయణ, పూడి గోవిందా, దాక సత్తిబాబు, పురట్ల రమణ, ప్రగడ సత్యనారాయణ, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి రాజశేఖర్



నాతయ్యపాలెంలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు, నాయకులు



మహాత్ముని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌టీయూసీ నాయకులు



ఫార్మాసిటీ కాలనీ పాఠశాలలో జాతిపితకు నివాళులర్పిస్తున్న పాఠశాల సిబ్బంది



అగనంపూడి సత్రం కూడలిలో నివాళులర్పిస్తున్న ఎస్ఐ మహాలక్ష్మి



గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న 87వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు

సంక్షేమ పాలనే సీఎం లక్ష్యం

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త చందు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పార్టీ గాజువాక సమన్వయకర్త చందు

కూర్మన్నపాలెం: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 88వ వార్డు దువ్వాడ సెక్టార్-1, దుర్గానగర్, సంపత వినాయకనగర్, దత్తసాయినగర్, కాపుజగ్గరాజుపేట సచివాలయ పరిధిలోని యాదవజగ్గరాజుపేట.. తదితర ప్రాంతాల్లో సుమారు రూ.1,19,68,000ల ప్రభుత్వ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త ఉరుకూటి చందు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం పలు ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. అనంతరం చందు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు, మండలాధ్యక్షులు బొడ్డ గోవింద్, వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ మహాలక్ష్మినాయుడు, జేఏసీ కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు, సచివాలయ కన్వీనర్లు నమ్మి శ్రీనివాస్ ప్రసాద్, మాడిస అప్పలరాజు, దాడి నూకరాజు, ఇతర నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కులో పరిస్థితులు ఆందోళనకరం



సమావేశంలో కార్మిక సంఘాల నాయకుల అభివాదం

గాజువాక: విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో పరిస్థితులు నానాటికీ ఆందోళనకరంగా మారుతున్నాయని స్టీల్‌ప్లాంట్ నాన్ జేసీఎం కార్మిక సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గాజువాకలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాన్ జేసీఎం సభ్యుడు డి.వి.రమణారెడ్డి మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మూడేళ్లుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోగా, ఒక్కొక్క విభాగాన్ని ప్రైవేటీకరిస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో రిక్రూట్‌మెంట్ జరగడంలేదని, కార్మికుల సంఖ్య కూడా తక్కువగా ఉందని పేర్కొన్నారు. నిర్వాసితుల కోటా కూడా ఇవ్వడంలేదన్నారు. వివిధ కారణాలను చూపించి కార్మికులను తొలగించడం సరి కాదన్నారు. మరోపక్క కార్మికుల ఆర్థిక ప్రయోజనాలు దెబ్బ తింటున్నాయన్నారు. ఈ సమస్యలపై ప్రధాన కార్మిక సంఘాలు స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఈ అంశాలపై 16 కార్మిక సంఘాల తరఫున తాము ప్రశ్నిస్తే తమపై నిందలు వేస్తున్నారన్నారు. ఆర్థిక ప్రయోజనాలపై కార్మిక సంఘాలు ఏమీ చేయని కారణంగా కార్మికవర్గం తీవ్ర అసంతృప్తితో ఉందన్నారు. ప్రధాన సంఘాలు స్పందించకపోయినా తమ శక్తిమేరకు పోరాడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గణపతిరెడ్డి, కొమ్మినేని శ్రీనివాసరావు, నక్కా వెంకట రమణ, గుమ్మడి నరేంద్ర, మహాలక్ష్మి నాయుడు, లక్ష్మణ్, డేవిడ్, సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐటీ రూర్కెలా విద్యార్థుల సందర్శన

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఎన్ఐటీ రూర్కెలా విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ అట్మాస్ఫియరిక్ సైన్స్ కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులు మంగళవారం సందర్శించారు. పురాతనమైన వాతావరణ-సముద్ర అధ్యయన శాస్త్ర విభాగంలో ఉన్న మౌలిక వసతులు, ప్రాజెక్టులు, మొబైల్ పొల్యూషన్ టెస్టింగ్ పరికరాలను ప్రత్యక్షంగా తిలకించారు. విభాగ ఆచార్యులతో మాట్లాడి, బోధన, పరిశోధన వసతులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన విభాగాన్ని సందర్శించడం, ఇక్కడ ప్రత్యేకతలను తెలుసుకోవడంపై ఎన్ఐటీ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల బృందం ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పి.సునీత, ఆచార్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



రిజిస్ట్రార్ స్టీఫెన్‌తో ఎన్ఐటీ రూర్కెలా విద్యార్థులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి

పెదగంట్యాడ: వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని 77వ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి అన్నారు. జీవీఎంసీ 77వ వార్డు పరిధిలోని అప్పికొండ గ్రామంతో పాటు నమ్మిదొడ్డి జంక్షన్‌లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఆమె శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పికొండ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలోని వంతెన వద్ద రూ.75,10,000తో తారు రోడ్డు నిర్మించనున్నామని తెలిపారు. అలాగే నమ్మిదొడ్డి జంక్షన్ నుంచి మెయిన్ రోడ్డును రూ.80లక్షలతో నిర్మించనున్నామని చెప్పారు. కార్యక్రమంలో కె.గంగరాజు, కె.శివకుమార్, ఎంపీ రెడ్డి, కురం అప్పారావు, అప్పలరెడ్డి, సావాడ అప్పలరెడ్డి, ఈసరపు వెంకటరావు, జీవీఎంసీ ఏఈ వెంకటలక్ష్మీ, వర్క్ఇన్‌స్పెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్న కరణంరెడ్డి నర్సింగరావు

పెదగంట్యాడ: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉజ్వల పథకంలో భాగంగా పేద మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. జీవీఎంసీ 64వ వార్డు పరిధిలోని గంగవరం గ్రామంలో మొత్తం 25 మంది లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం దేశ వ్యాప్తంగా 11 కోట్ల మందికి ఈ పథకాన్ని అందజేస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీలకర్ర రమణ, జీలకర్ర భువనేశ్వరి, పేర్ల అప్పారావు, నాయుడు, రాజశేఖర్, స్వామి, పాల్గొన్నారు.

విలువలతో కూడిన సాహిత్యం దాశరథి సొంతం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో 'దాశరథి సినీ సాహిత్యం-జనరంజక వీణానాదం'అనే అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ముఖ్యఅతిథి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు మాట్లాడుతూ సినిమా సాహిత్యం ఒకవైపు ఆనందాన్ని అందిస్తూనే సమాజ విలువలను తెలియజేస్తుందన్నారు. ప్రత్యేక అతిథి మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు విభాగాధిపతి ఆచార్య వి.శంకరరావు మాట్లాడుతూ సాహిత్యంలో అద్భుతమైన పాటలు రాసి సాహిత్యపు విలువలు పెంపొందించిన సినీ గేయ రచయిత దాశరథి అని కొనియాడారు. ఎటువంటి అశ్లీలత దొర్లకుండా విలువలతో కూడిన సాహిత్యం అందించారన్నారు. ఆచార్య వెలమల సిమ్మన్న రచించిన 90వ పుస్తకం రావిశాస్త్రి రచనలు-అభ్యుదయ దృక్పథం పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని తెలుగు శాఖాధ్యక్షుడు ఆచార్య జర్ర అప్పారావుకు అంకితం చేసినట్లు ఆచార్య సిమ్మన్న తెలిపారు. సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త పి.కన్నయ్య, డాక్టర్ ఎ.ఈశ్వరమ్మ, డాక్టర్ బి.వెంకటస్వామి, డాక్టర్ కె.రత్నశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గాయని సాహితికి వేటూరి పురస్కారం



సాహితికి పురస్కారం అందజేస్తున్న అతిథులు

డాబాగార్డెన్స్: వర్ధమాన సినీ నేపథ్య గాయని సాహితికి వేటూరి యువ గాయని పురస్కారం ప్రదానం చేయడం అభినందనీయమని రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు పేర్కొన్నారు. సినీ గేయ రచయిత వేటూరి 98వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆత్రేయ స్మారక కళా పీఠం 'ఎదలో మోహన లాహిరి' శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ వేటూరి పేరిట పురస్కారానికి సాహితీ ఎంపిక కావడం హర్షణీయమన్నారు. అనంతరం శంబర జోగారావు సారథ్యంలో నిర్వహించిన సంగీత విభావరిలో సాహితీ, రమేష్ పట్నాయక్ ఆలపించిన వేటూరి గీతాలు అలరించాయి. గంటి మురళి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విజయనగరం కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అవనాపు విజయ్, పైడా కృష్ణప్రసాద్, ఉసిరికాయల చంద్రశేఖర్, సుహాసిని ఆనంద్, దాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.